Postal Regd. No. VSP-142/07-09

**✶ యేసుక్రీస్తు అందరికి ప్రభువు**

CHRISTAVANAADU
Telugu Fortnightly

Head Office : 17-108, Sanjay Gandhi Colony,
Hanumanthavaka Junction,
opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

RNI APTEL /2006/17980
e-mail: christavanaadu1@yahoo.co.in

# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

విశాఖపట్నం  సంపుటి : 2  సంచిక : 3  ఎడిటర్ : **వై. కనకరాజు**  2007 సెప్టెంబర్ 16-30  పేజీలు : 8  వెల : రూ. 5/-

**✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**✶ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.**




**లోకంలో మహిమ లెన్నున్నను...వాటిని కనబర్చు వారెందరున్నను.. మన ప్రభువైన యేసుక్రీస్తును మహిమోన్నతునిగా వర్ణిస్తూ...**

**✶ ఆయన ఇశ్రాయేలు లో తన్నుతాను మహిమో న్నతునిగా కనబరుచుకొనును.**

నేడు లోకాన క్రైస్తవులుగా పిలువబడువారందరిని గూర్చి పరిశుద్ధగ్రంథమైన బైబిలు ఇస్తున్న సాక్ష్యం.... దేవుని ఇశ్రాయేలు వారని, క్రీస్తును బట్టి క్రైస్తవులందరిని గూర్చి కొత్తనిబంధన గ్రంథంలో దేవుని "ఇశ్రాయేలీయులుగా" వ్రాయ బడింది. వారందరిలో ప్రభువైన యేసుక్రీస్తే మహిమోన్నతునిగా పైలేఖనం సాక్ష్యమిస్తుంది. కాబట్టి మనందరం ఆయనను మహిమోన్నతునిగా కీర్తించుట ప్రకటించుట చేస్తున్నాం. ఒకవిధంగా యేసును గూర్చి ఆలోచిస్తే ఆయన సర్వలోకంలో మహిమోన్నతునిగా అగుపిస్తారు. అదెట్లు? అనేప్రశ్నకు "క్రీస్తుశకం" ద్వారా తనపేరున చరిత్రను వ్రాయునట్లు

2లో...

**మినిస్ట్రీలు చేస్తున్నదేమిటి? చేయవలసినదేమిటి?**

**రత్నమా..? దేవుని పుత్రరత్నమా..?**

7 లో...

**సంఘాలలో... బోధకుల- విశ్వాసుల పాత్ర**

**చాకిరేవు**

5 లో...



**దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం**

3 లో...

# ప్రతి గ్రామానికి విద్యుత్తు

## కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి షిండే



క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం: రాజీవ్‌గాంధి గ్రామీణ విద్యుదీకరణ యోజన పథకానికి రూ॥ 5వేల కోట్లు మంజూరు చేసినట్టు కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి సుశీల్‌కుమార్ షిండే వెల్లడించారు. ఎన్టీపిసి సింహాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం, విశాఖపట్నంలో రెండోదశ విస్తరణకు శంకుస్థాపనచేస్తూ ఆయనీ విషయం చెప్పారు. అనంతరం ఆయన బహిరంగసభలో ప్రసంగిస్తూ దేశ ఆర్థికాభివృద్ధికి గ్రామీణ విద్యుదీకరణ ముఖ్యపాత్ర పోషిస్తుందని 2009నాటికి ప్రతిపల్లెను విద్యుదీకరించాలని ప్రభుత్వం సంకల్పించిదని ఆయన చెప్పారు. గ్రామాలకు పట్టణాలకు మధ్య ఉన్న అసమానతలు తొలగిస్తే వ్యవసాయం, సమాచార సాంకేతిక అభివృద్ధికి యిది ఎంతో అవసరమని, ఇందులో ఎన్టీపిసి భాగస్వామ్యం గుర్తించదగినదని ఆయన చెప్పారు. ఇటీవల నివేదిక ప్రకారం సప్లై 13.5శాతం తక్కువగా వుందని దీనిని అధిగమించేందుకు కృషి జరుగుతున్నదని ఆయన అన్నారు. 7వేల కోట్లరూపాయల లాభాలు ఆర్జించి ఎన్టీపిసి నవరత్న హోదా పొందిందని, స్థానికప్రజల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహిస్తామని ఆయన చెప్పారు.

# పాకిస్తాన్‌దే పేలుడు కుట్ర : ప్రధాని



న్యూఢిల్లీ, క్రైస్తవనాడు ప్రతినిధి: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బాంబు పేలుళ్లకు బంగ్లాదేశ్ ఉగ్రవాదులే కారణమని అందరికీ తెలిసిందే! అయితే పేలుడుకు కుట్ర పన్నింది తెరవెనుక ఉండి అమలుజరిపిన సూత్రధారి పాకిస్తాన్ అనే విషయం ఇప్పుడు బయటపడింది. ఈ విషయం ప్రధాని ద్వారా బయటపడటం విశేషం. అమాయకుల ప్రాణాలు తీయడం ద్వారా ఉగ్రవాదులు దేశంలో అల్లకల్లోలం సృష్టించేందుకు దాడులు జరుపుతున్నారని, పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ ప్రోద్బలంతో బంగ్లాదేశ్‌కి చెందని ఉగ్రవాదులే దక్షిణ భారతదేశంలో దాడులకు తెగబడుతున్నారని ప్రధాని మన్మోహన్‌సింగ్ పేర్కొన్నారు. తన క్యాబినెట్‌లోని మంత్రివర్గ సహచరులకు రాసిన లేఖలో దక్షిణ భారతదేశంలో బాంబుదాడుల్లో పాకిస్తాన్ ప్రత్యక్ష ప్రమేయమున్నట్లు తెలిసిందని ప్రధాని వెల్లడించారు. ఈ విషయాన్ని ఆదేశం దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. బంగ్లాదేశ్ ఉగ్రవాదులకు అడ్డాగా మారుతోందని తెలిపే సాక్ష్యాలు రోజురోజుకు బయటపడుతున్నాయి. హైదరాబాద్ పేలుళ్లకు సూత్రధారి. భారత్ బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉగ్రవాద నెట్‌వర్క్‌ను విస్తృతం చేసిన షహీద్ బిలాల్ పాకిస్తాన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లో మరణించినట్లు వచ్చిన వార్తలు ఐఎస్ఐ పాత్రని బహిర్గత చేస్తున్నాయి. దీనిలో బంగ్లాదేశ్‌తో కలిసి రూపొందించిన లుక్‌ఈస్ట్ పాలసీ విషయంలో భారత్ తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సిన పరిస్థితి కనబడుతోంది. జూన్ 26న హైదరాబాద్ పేలుళ్లకు రెండు నెలల ముందే ప్రధాని భారత్‌లో పాక్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారని తెలిపారు. ఢాకాలోని పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయం ఐఎస్ఐ కార్యకలాపాలకు వేదికగా మారిందని సరిహద్దు భద్రతా దళాలకు చెందిన సీనియర్ అధికారి కూడా స్పష్టంచేశారు.



# 16న విశాఖ రానున్న వైఎస్

క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం: రాష్ట్రముఖ్యమంత్రి డా॥వైఎస్ రాజశేఖరరెడ్డి ఈనెల 16న నగరానికి రానున్నారు. జాతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్‌టిపిసి) విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. 16న ప్రత్యేక విమానంలో వచ్చే ముఖ్యమంత్రి విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో పరవాడలోని ఎన్టీపీసీకి చేరుకుంటారు. అక్కడ 2×500 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్లాంట్లకు శంకుస్థాపన చేసి, తిరిగి విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ బయలుదేరతారు. సిఎంతో పాటు కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి సుశీల్‌కుమార్ షిండే కూడా రానున్నారు. పరవాడకు వస్తున్న నేపథ్యంలో గాజువాకలో ఏర్పాట్లు ముమ్మరం చేసే పనిలో పెందుర్తి ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి వున్నారు. ఇందిరమ్మ రెండో దశ కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించడానికి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఈనెల 23న కూడా మరోసారి విశాఖ రానున్నట్లు తెలిసింది.

**✶ ఆయన భూదిగంతముల వరకు యుద్ధములు మాన్పువాడు**






*(మొదటి పేజీ తరువాయి...)*

చేసుకున్న విధానం మహి మోన్నతం, చరిత్రకాధారం. ఆలోచించు వారెవరికైనా ఆశ్చర్య కరం. బైబిలు చరిత్రలో ఆధారాలు గల గ్రంథంగా గుర్తించబడింది. అట్టి బైబిలు ప్రభువును మహిమోన్నతునిగా ఇస్తున్న సాక్ష్యాలు కోకొల్లలు. ఆయన కార్యాలను గూర్చి వ్రాయుటకు భూలోకమైనా చాలదంటుంది బైబిలు. ఇది అక్షరసత్యమని ఎరుగని క్రైస్తవులుందురా? ఉండరు. కాబట్టి ఆయనను గూర్చి సంపూర్ణంగా "బైబిలు ప్రకారం" ఎరుగుటకు ఇష్టపడువారే తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చగలరు అనే బైబిలుమాట నూటికి నూరుపాళ్ళూ అనుసంˇణీయమే. అలాంటివారికి మాత్రమే ఆయనను గూర్చి విశదమవుతుంది. ఆయన మహిమో న్నతత్వం కనబడి రుజువు పర్చుకొంటుంది. ఆయనను గూర్చి నేటినుండే చెప్పడం ప్రారంభిస్తే ముగు యుటకు ఈ జీవితం చాలదే మోనని నాకు తోస్తుంది. తగు సహాయం అట్టివారికి ప్రభువు దయచేస్తూనే ఉన్నారు. మనవలన ఆయన మహిమ పర్చబడాలి. ఆ మహిమకంటే ఆయన ఉన్నతుడని లేఖనాల ప్రకారం ఆయన కనబర్చు కుంటారు. కావున ఎవ్వరైనా ప్రభువును మహిమ పరుస్తూ తామేదో ఆయనకు కీర్తి తెస్తున్నాం అని భావించరాదు. అట్లుభావించు వారెవరైనా ఉంటే వారు ప్రభువును గూర్చి సమ గ్రావగాహన లేనివారేనని మనం సులువుగా తెలును కోవచ్చు. అందునుబట్టి లోకంలో ఆయనను ప్రకటిన్తా ఘనులు గా పిలువబడువారు ఆ ఘనత తమది కాదని ప్రభువుని తక్షణం తెలుసుకోవాలి. ఆ మహిమను ఘనతను ప్రభువుకే ఆపాదిం చాలి. ప్రకటించు వారెవరైనా.. వారిని గూర్చి వారు ప్రకటించు కుంటే వినేవారెవ్వరు? వారింట్లో వారే వారి మాటలను విననట్లు ఎందరో లోకాన కనబడ్తు ంటారు. కాబట్టి ప్రకటించు వారెవరైనా నేటికి కొన్నివేల సంవత్సరాల క్రితం వ్రాయ బడిన లేఖనాలను మనం ప్రకటిస్తున్నామని గుర్తెరగాలి. ఆ లేఖనాలు ఇప్పటికిని కొత్తగా అగుపిస్తూ మానవ మనసుల్ని శాసిస్తు న్నాయని ఎరుగుట మరి ముఖ్యం. ఆనాటి దినాల్లో వ్రాయబడిన లేఖనాలలో ఉన్న జ్ఞానం వారికెవరు నేర్పారు? వ్రాయించారు? ఆలోచించండి!

**దేవుని సేవ, సాంఘిక సేవ, వ్యాపార వివరాలు ఒక్కొక్క ప్రాజెక్టు వివరాలు ఒక్క పోస్ట్‌కార్డ్ మీద ఇంగ్లీషులో వ్రాసి పంపండి.**

**ఇండియా క్రిస్టియన్ బిజినెస్ డైరెక్టరీ** లో

ఉచితంగా ప్రచురించబడును.

**సైమన్‌డేనీ, 7-7, సంజయ్‌గాంధీ కాలనీ, గవర్నమెంట్ డెయిరీఫారమ్, విశాఖ-40,** *christianbusinessdirectory@yahoo.com*

# పాత్రికేయులను సత్కరించిన వాసవి మహిళా క్లబ్

క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం: సమాజంలో ముఖ్యపాత్ర వహిస్తూ ఎన్నో ఒత్తిడులను తట్టుకుంటూ ప్రజలకు వార్తలు అందిస్తున్న పాత్రికేయులను గుర్తించి ప్రతీ సంవత్సరం 'జర్నలిస్టుల దినం'గా పాటిస్తూ ఉత్సవాలు జరుపుతున్నామని వాసవి క్లబ్ ప్రతినిధి మూర్తి అన్నారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన వాసవి ఇంటర్ నేషనల్ క్లబ్ మహిళా విభాగం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 600 శాఖలున్న వాసవి క్లబ్‌లలో ఈ రోజున అన్ని శాఖలలోను ఈ జర్నలిస్టుల దినం జరుపుతున్నామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ప్రభాకర్ శర్మ (హిందూ), ఎం.యుగంధర్ రెడ్డి (వార్త), పాత్రుడు (ఎస్‌డివి), డబ్బీరు రవి (సూర్యప్రభ), శివశంకర్ (తేజన్యూస్) లను మహిళా విభాగం వారు ఘనంగా సత్కరించారు. కేవలం సన్మానాలతో సరిపెట్టకుండా సేవాకార్యక్రమాల్లో విజెఎఫ్ లో కలిసి పనిచేయాలని విజెఎఫ్ అధ్యక్షులు శివశంకర్ వాసవి క్లబ్ నిర్వాహకులను కోరారు.

# యార్లగడ్డకు 'పుష్కిన్‌సమ్మాన్' పురస్కారం

రాజ్యసభ మాజీ సభ్యులు పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను రష్యాలోని' 'పుష్కిన్‌సమ్మాన్' పురస్కారానికి ఎంపికయ్యారు. అంతర్జాతీయ అవగాహన సృజనాత్మకరంగ అభివృద్ధికి ఆయన సేవలు అపూర్వం. రష్యా రాజధాని మాస్కోలో భారత మిత్ర సమాజ్ ప్రతియేటా హిందీ రచయితకు యీ పురస్కారం ప్రదానం చేస్తుంది.

# అణుఒప్పందంపై కమిటీ

క్రైస్తవనాడు ప్రతినిధి, న్యూఢిల్లీ: అణుఒప్పందంపై యు.పి.ఎ., వామపక్షాల మధ్య ఏర్పడ్డ విబేధాలకు స్వస్తిపలికారు. ఇరు పక్షాల మధ్య జరిగిన సమావేశంలో ఈ సయోధ్య కుదిరింది. ప్రధాని మన్మోహన్‌సింగ్, యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఈ విషయంలో కృతకృత్యులయ్యారు. వామపక్షాల వారు కూడా సంతృప్తులయినట్లు వార్తలు వచ్చాయి. అమెరికా హైడ్ చట్టం 123 ఒప్పందంపై ఎంత దాకా ప్రభావితమవుతుందో సమీక్ష జరపడానికి ఒక కమిటీని నియమించడానికి ప్రభుత్వం అంగీకరించింది. సమావేశ అనంతరం కమిటీని ఏర్పాటుచేసి నివేదిక అందేవరకు ఒప్పందం అమలును నిలుపుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఒప్పందాన్ని తాత్కాలికంగానైనా నిలిపివేయడంలో ఒక విధంగా వామపక్షాలు పైచేయి సాధించాయని చెప్పవచ్చు. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధానితో పాటు విదేశీ వ్యవహారాల మంత్రి ప్రణబ్‌ముఖర్జీ, రక్షణ మంత్రి ఎ.కె.ఆంటోని, సోనియాగాంధీ, వామపక్షాల నాయకులు పాల్గొన్నారు. ఒప్పందం గురించి ప్రణబ్ ముఖర్జీ విలేకరులకు తెలిపారు. కమిటీ నివేదికలోని అంశాలకు అనుగుణంగా అణు ఒప్పందంపై నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు సీతారాం ఏచూరి మాట్లాడుతూ అణు ఇంధన రంగంలో స్వయం ప్రతిపత్తి విదేశీ వ్యవహారాలపై దాని ప్రభావం, భద్రత అంశాల్లో అనుకూల ప్రతికూల అంశాలను కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. వామపక్షాల తరపున ప్రకాష్‌కారత్, సీతారాం ఏచూరి, ఎ.బి.బర్ధన్, డి.రాజా, దేవవ్రత బిస్వాస్, అశ్వనిరాయ్ ప్రాతినిధ్యం వహిస్తారని తెలుస్తోంది. యుపిఎ తరపున ఎవరు ప్రాతినిధ్యం వహించేది సోనియా నిర్ణయిస్తారు.




**గమనిక**

**✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.**

# క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 3,500/- | 2,000/- |
| మధ్య పేజీల్లో | 5,000/- | 2,800/- | 1600/- |
| చివరి పేజీ | 8,000/- | 4,500/- | 2,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 8,000/- | 4,500/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 16,000/- | 8,500/- | 5,000/- |

వివరాలకు: సెల్ నెం.9346960601, 9849134647, 9393121588, 9866113513

**మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.**

**క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !**

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి వచ్చిన మొదటి సంవత్సర 24 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.


**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

***కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.***

***సెల్: 9346960601, 9849134647***

**✶ ఆయన మధ్యకర్తియై అన్యజనులకు న్యాయము తీర్చును**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :2 సంచిక : 3 సెప్టెంబర్ 16-30, 2007

☆ ☆ ☆

# మధ్యంతరం... వరాలమూట? ఓ దోబూచులాట!

**ఎలక్షన్లు వస్తాయి. ఎలక్షన్లురావు. వస్తే మనపరిస్థితేంటి...?**

మేం గెలుస్తాం. కాదు మేంగెలుస్తాం. ఎలాగైనా గెలవాలి. ఇదీ నేటి దేశ పరిస్థితి. పార్టీలవారి భిన్నాభి ప్రాయాలతో ప్రజలను గలిబిలి చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. పార్టీలవారైతే ప్రజలపై కురిపిస్తున్న వర్లాజల్లులకైతే లెక్కలేదు. అమాయకులు ఎవరయా అంటే ప్రజలే. ప్రజానాడిని ఈదేశ రాజకీయనాయకులు బాగుగా అవగాహన చేసుకున్నట్లు వీరి తీరుచూస్తే స్పష్టంగా తెలిసిపోతుంది. ప్రజల పరిస్థితి కూడా అలాగే ఉంది. నాలుగు సంవత్సరాల పరిపాలనలో ఏమీచెయ్యని ప్రభుత్వం చివరి సంవత్సరంలో కురిపిస్తున్న వరాలను నమ్మవచ్చా? అవి ఆచరణ సాధ్యమా అని ఆలోచించనక్కరలేదా?అంటుంది ప్రతి పక్షం. ఈరోజు మీడియా అన్నివిధాలా బలంగా ఉండుటవల్ల ప్రజలకు ప్రతీవిషయం వేగంగా తెలుస్తుంది. వాటిలో నిజానిజాలు పరీక్షించుట కూడా సుళువుగానే ఉంటుంది. కాబట్టి దేశాభ్యున్నతికి ప్రజల ఆలోచనా విధానాలే కారణమని గుర్తెరగాలి. ప్రతీ విషయాన్ని బేరీజు వేసుకొని చర్చించి ఓటువేసేరోజు ఎప్పుడొస్తుందో అప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధితో జోరుగా పరుగెడుతుంది. చరిత్రలో ఎన్నోదేశాలు మనకంటే వెనుకున్నవే. మనకు చరిత్రన్నపుడు వాటికి చరిత్రేలేనట్లును చూస్తున్నాం. అటువంటివెన్నో దేశాలు నేడు మనకంటే ఎన్నో విషయాల్లో ముందున్నాయన్న సంగతి విద్దూరమే. అన్నివనరులు మనకున్నను ఎందుకీ వెనుకబాటు? ఎవరిస్వార్ధం వారిదే కాబట్టి. దేశం అన్నివిధాల ముందుకెళ్ళాలి. మనమే తీసుకెళ్ళాలి అనే ఆలోచన రాజకీయుల్లోను, అధికారుల్లోను, ప్రజల్లోను రావాలి. అలా వచ్చునపుడు మాత్రమే అభివృద్ధిలో మనదేశం ముందుంటుంది. మనదేశం పేరు ఉచ్ఛరించకుండా చరిత్రను ఎవరూ వ్రాయలేరు. అటువంటి దేశాన్ని నిర్మించుటకు అందరూ సమిష్టిగా పాటుపడాలే గాని అది ఏఒక్కరివల్లో కాదు. ప్రస్తుతం దేశంలో ఆర్ధికంగా సంపన్నులు, వాణిజ్యవేత్తలు, సామాజిక సంస్కర్తలు, సేవాభావంతో కూడిన ధనవంతులకేం కొదువలేదు. వారి వనరులను సక్రమంగా వినియోగించుకొను నాయకులు కావాలి. నీ ఆదాయం కోటి అంటే నీఆదాయం కోటి అనుకొంటూ కాలయాపన చేసేవారుకాదని, పరస్పర విమర్శలు చేయుటవల్ల ఎవరికీ లాభం ఉండదని విశ్లేషకుల అభిప్రాయం. అవి ఆపూటకి సంతోషాన్ని కలిగిస్తాయేమో కాని శాశ్వతంగా దేశాభివృద్ధికి దోహదపడవు. ఎవరేంచేసినా దేశాభివృద్ధికే దోహదపడాలి. కాలగతిలో మనం కలసిపోతాం కాని దేశం ఉంటుందని గుర్తెరిగి దేశాభివృద్ధిలో మనదీ ఒక పాత్రేననే జ్ఞాపకం భావితరాలకు మనం ఉంచిపోవాలి. అటువంటి దేశమే ప్రపంచానికి తన ఉనికిని ఘనంగా చాటగలదు. అప్పుడు మధ్యంతర ఎలక్షన్లు ఉండవు. ఎవరూ ఎవరితో దోబూచులాడరు. వరాలజల్లులతో ఎవరినీ మభ్యపెట్టే అవసరం కూడాఉండదు.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
**ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9346960601, 9849134647**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

15

## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

## బైబిల్ × సైన్స్

(గత సంచిక తరువాయి...)

దేవుడు సృష్టి కార్యక్రమంలో మూడవరోజు భూమిని చేశారని బైబిలునందు స్పష్టంగా తెలుస్తోంది. భూమిని ఎలా సృష్టించారో లేఖనాల ప్రకారం వివరాల్లోకి వెళ్లి తెలుసుకుంటూ దేవుని మహిమపరుద్దాం.

సృష్టి ఆరంభంలో...

**✶ భూమి నిరాకారంగాను, శూన్యం గాను ఉండెను. చీకటి అగాధ జలములపైన కమ్మి ఉండెను**

భూమి ఆకారం లేకుండా ఉందని, శూన్యంగాను ఉందని దేవుని మాట. అగాధ జలములు ఉన్నాయని, వాటిని చీకటి కమ్మి ఉందని వాక్యం వివరిస్తుంది.

మూడవ దినమున...

**✶దేవుడు ఆకాశము క్రిందనున్న జలములొక చోటనే కూర్చబడి ఆరిన నేల కనబడును గాకని పలుకగా ఆ ప్రకారమాయెను. దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరుపెట్టెను**

ఆకాశము క్రింది జలములు అని అన్నారంటే ఆకాశంపైన జలాలు వున్నాయని దేవుడు ప్రారంభంలోనే చెప్పేశారు. ఆకాశము క్రింద జలములన్ని ఒక చోట చేర్చబడిన తరువాత ఆరిన నేల కనబడిన ప్రాంతానికి భూమి అని పేరుపెట్టారు. నీటి నుండి ఆరిన నేల (భూమి) వచ్చిందంటే భూమి నీటిలో ఉందని అర్ధమవుతుంది మరియు భూమియే గాక సృష్టి యావత్తు నీటి నుండి వచ్చిందని అర్ధమవుతుంది.

**✶ఏలయనగా పూర్వము నుండి ఆకాశముండెననియు, నీళ్లలో నుండియు నీళ్ల వలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యము వలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకముగా మరతురు**

భూమి మీద జీవం మనుగడను దేవుడు ప్రారంభించిన విధానం చూస్తే...

**✶దేవుడైన యెహోవా భూమిని ఆకాశమును చేసిన దినమందు భూమ్యాకాశములు సృజించబడినప్పుడు వాటి వాటి ఉత్పత్తి క్రకము ఇదే! అదివరకు పొలమందలియే చెట్టును మొలవలేదు. ఏలయనగా దేవుడైన యెహోవా భూమి మీద వాన కురిపించలేదు. నేలను సేద్యపరచుటకు నరుడు లేడు. అయితే ఆవిరి భూమి నుండి లేచి నేల అంతటిని తడిపెను.**

సృష్టి ఆరంభంలో భూమి పరిస్థితి ఎలా ఉండేదో పై వాక్యం చదవవుటను బట్టి అర్ధమవుతుంది. పొలమందలి యే చెట్టు మొలవలేదని, వర్షం కురవలేదని చెప్తున్నారు. ఆవిరి భూమి నుండి లేచి మేఘాలుగా మారి భూమిని తడిపేదని వాక్యం స్పష్టంగా వివరణ ఇస్తుంది. ఈ విషయాన్ని శాస్త్రవేత్తలు ఎన్నో పరిశోధనలు చేసి ఎంతో శ్రమతో ఎన్నో లెక్కలు కట్టి కనుగొన్నారు. కానీ మనకైదే దేవుడు బైబిలు ప్రారంభంలోనే చెప్పేశారు.

దేవుడు ఇదేకాకుండా ఇంకా ఎన్నో విషయాలు భూమి గురించి తన జ్ఞాన గ్రంథమైన బైబిలులో వ్రాయించి మన మేలుకై ఉంచారు. భూమి గురించి మరికొన్ని విషయాలు తెలుసుకుంటూ ఘనమైన దేవుని ఘనపరుద్దాము.

దేవుడు తన భక్తునితో మాట్లాడిన మాటలను చూసినట్లయితే...

**✶ నేను భూమికి పునాదులు వేసినప్పుడు నీవెక్కడవుంటివి? నీవు వివేకం కలిగియున్న యెడల చెప్పుము. నీకు తెలిసిన యెడల దానికి పరిమాణమును నియమించిన వాడెవడో తెలుపుము. దానిమీద పరిమాణపు కొలవేసిన వాడెవడో చెప్పుము"**

దేవుడు భూమికి ఒక పరిమాణం నియమించారని దానికి పరిమాణపు కొలవేశారని మనకు అర్ధమవుతుంది. వివేకం కలిగిన యెడల భక్తుని చెప్పమంటున్నారు. వివేకం కలిగిన యెడల దాని పరిమాణం చెపుతారు. అని దేవుడు చెప్పిన మాటలను బట్టి అర్ధమవుతుంది. గనుకనే ఈనాడు ఎంతోమంది విజ్ఞులు వివేకం, జ్ఞానం కలిగివున్నారు కాబట్టి భూమి యొక్క చుట్టుకొలతను, పరిమాణాన్ని చెప్పగలుగుతున్నారు.

(మిగతా వచ్చే సంచికలో....)

సేకరణ, వివరణ : **వై.ఎల్. రవిరాజు**

# జర్నలిస్టులపై దాడికి నిరసనగా ధర్నా

క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం: ఎపియుడబ్ల్యుజె విశాఖ నగర శాఖాధ్యక్షుడు పి.నారాయణపై ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు చేసిన దాడిని నిరసిస్తూ జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్ద ఎపియుడబ్ల్యుజె, ఎపి ఎలక్ట్రానిక్ మీడియా, జాప్, విజెఎఫ్‌ల ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్నలిస్టులపై ఇటీవల పెరుగుతున్న దాడులపై జరుగుతున్న దాడుల నిరోధానికి గతంలో ఏర్పాటు చేసిన ఎలాక్స్ అండ్ అట్రాసిటిస్ కమిటీలను పునరుద్ధరించాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఇన్‌ఛార్జి కలెక్టర్ వీరబ్రహ్మయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ సంఘాల నేతలు ఆర్.బాబూరావు, ఎస్.శివశంకర్, యం.యుగంధర్ రెడ్డి తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

**హత్యాయత్నం హేయం :** ఎపియుడబ్ల్యుజె నగర అధ్యక్షుడు పి.నారాయణపై హత్యాయత్నానికి పాల్పడటాన్ని విశాఖ స్మాల్ న్యూస్ పేపర్స్ అండ్ పీరియాడికల్స్ ఎడిటర్స్ అసోసియేషన్ ఒక ప్రకటనలో ఖండించింది. జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధి విధానాలను ప్రభుత్వం రూపొందించాలని దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అధ్యక్షుడు కస్తూరి, కార్యదర్శి పి.సత్యనారాయణ ఒక ప్రకటనలో ఖండించారు.

# బైబిల్ కోణంలో ఈనాటి సంఘాలు ②

– సైమన్ డేనీ

ఒకప్రక్క వేషధారులైన యూదాప్రజలు పండగ చేసుకుంటుంటే మరోప్రక్క యేసుక్రీస్తు తన వాగ్దానాన్ని నెరవేరుస్తూ తన సంఘానికి పునాదులు వేసుకుంటూ, సంఘాన్ని కడుతూ వున్నాడు. అపుడు కేవలం 120 మంది సంఘం. పేతురు మాట్లాడాడు. ఆ తరువాత పండగరోజు దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చాడు. పరిశుద్ధాత్ముడు దిగివచ్చాడు. ఆయన శక్తి వీరికివ్వబడింది. దేవుడు పేతుర్ని వాడుకున్నాడు. వాక్యశక్తి, ఆత్మశక్తి కలిసి పనిచేశాయి. సుమారు మూడువేల మంది ప్రభువును నమ్మారు. పెంతెకోస్తు మహాపండుగలో లేనిశక్తి కనబడని దేవుడు, జరగని ఘనకార్యాలు ఇక్కడ జరిగాయి. ఆ మందలో వున్న "భక్తిగల యూదులు" ఆ మీటింగ్ వదిలిపెట్టి ఈ మీటింగ్‌లోకి వచ్చారు. అక్కడ లేని రక్షణ, వాక్యం, శక్తి ఇక్కడ అందుకున్నారు. అనుభవించారు. ఆనందించారు, అంగీకరించారు, బాప్తిస్మం పొందారు. ''మూర్ఖులగు ఈ తరమువారికి వేరై" రక్షణ పొందారు. అదే యేసుక్రీస్తు కట్టిన సంఘం.

ఈనాటి సంఘాలు ఆవిధంగా కట్టబడకపోతే, ఎన్ని అంతస్తులు పెరిగినా, పేకమేడల్లా కూలిపోతాయి నామరూపాలు ఉండవు. అ.కా. 2:42 "ఆయన కట్టిన, ఆయన చేత కట్టబడిన సంఘానికి (చర్చికి) నాలుగు గుణాలుంటాయి. 1. అపొస్తలుల బోధ (ఈనాటి అపొస్తలులు కాదు) 2. సహ వాసం (తిండి పార్టీలు కాదు) 3. రొట్టెవిరుచుట 4. ప్రార్థనచేయుట. ఈ నాల్గింటిలో ఎడతెగక ఉండాలి.

చర్చి అనేది విశ్వాసులతో కట్టబడాలి. ''వాక్యమును అంగీకరించినవారు" బాప్తిస్మము పొందిన వారు 2:41. రక్షణపొందు చున్న వారిని ప్రభువు అనుదినము వారితో చేర్చు చుండెను. "నా వాక్యమందు నిలిచినవారైతే" యోహాను 8:31 (నిలుస్తూవున్న వారైతే అని అర్థం). మిగిలిన వారెవ్వరూ చర్చి సభ్యులు కానేరరు. మరి వారెవరు? "వారు మనలో నుండి బయలువెళ్లిరి గాని వారు మన సంబంధులు కారు" (1 యోహాను 2:19)

ఈనాటి సంఘాలు రక్షణానుభవం లేని వారితో నింపబడటం చూస్తున్నాము. ఒక పెద్ద పాస్టర్ "మా చర్చి కమిటీలో సగానికి సగం మంది రక్షణానుభవం లేనివారే" అన్నాడు. అదీ సమస్య! అసలు సైతాను, దేవుడు కలసి ఒక చర్చిని నడిపించడం ఎలా సాధ్యం? అన్యులు ఆరాధనకు రావచ్చు, వాక్యం వినవచ్చు గాని సంఘసభ్యత్వంలో, కమిటీలలో స్థానం ఉండకూడదు.

పెర్గమమ్‌లో వున్న చర్చి గురించి క్రీస్తు చెప్పింది ఇదే – రెండు రకాల మనుషులు ఈ సంఘంలో వున్నారు. ఈ సంకరజాతి చర్చి అంటే క్రీస్తుకు ఇష్టం లేదు – ప్రకట 2:12 – విశ్వాసులు అన్యులతో చేతులు కలపడం దేవునికిష్టమైన కార్యం కాదు. బిలాము బోధ ఏమిటి – ఈనాటి క్రైస్తవ సంఘాలు కళ్లు తెరిచిచూస్తే మంచిది. మోయాబు రాజు బాలాకు ఉద్దేశ్యం ఏమిటి? ఇశ్రాయేలు ప్రజల్ని నామరూపాలు లేకుండా నాశనం చేయడం. దాని కోసం కిరాయిగూండా బిలామును చేతిలో పెట్టుకున్నాడు. బిలాము ఆ పనిచేయలేక ఒక ఘోరమైన పన్నాగం వన్నాడు. మోయాబుస్త్రీలను ఇశ్రాయేలు జనాంగం మీదికి పంపించి వాళ్లను చెరిపి, పెళ్లి చేసుకుని నాశనం చేయించమని ఈ కిరాయి గూండా సలహా ఇచ్చాడు. బాలాము ఉద్దేశ్యం నెరవేరింది. ఇశ్రాయేలు జనాంగం శక్తి నీరు గారిపోయింది – నపుంసకులై పోయారు.

పెర్గమమ్ సంఘంలో జరిగింది ఇదే – అన్యులు ఈ సంఘంలోకి చొచ్చు కొనిపోయారు. నెమ్మదిగా అధికారాలు సంపాదించాక ఆత్మీయ, శరీరా వ్యభిచారం నేర్పించి సంఘాన్ని అపవిత్రతతో నింపేశారు. ఆరునూరైనా, క్రీస్తు విశ్వాసులు ఈ లోకంలో ఉంటూనే పరిశుద్ధమైన జీవితం జీవించాలన్నదే క్రీస్తు ఆశ. 2 కొరింథీ 6:14-16 చదవండి. ఏ సంఘంలోనైనా, స్వంత ఆశలు, ప్లానులు, కార్యక్రమాలు కాకుండా క్రీస్తు ఆత్మ నడిపింపు వుండాలి.

ఈనాటి మీ స్వంత సంఘం ఎలావుంది? మీ సంఘసభ్యుల ఆత్మీయ జీవితం ఎలావుంది? పరిశుద్ధ జీవితం జీవిస్తున్న సంఘాన్ని అభివృద్ధి చేస్తాడు యేసుక్రీస్తు.

మీ చర్చిలో వున్న పులిపిట్ దగ్గర (వెనుక) నిలబడేది ఎవరండీ? దేవుని వాక్యము బోధించడంరాని వారెవ్వ రినీ అక్కడ నిలబడ నీయకూడదు.

# ఉత్పాదక వ్యయాన్ని తగ్గించుకోవాలి : ముఖ్యమంత్రి

విశాఖపట్నం, క్రైస్తవనాడు ప్రతినిధి: ఎక్కువ సామర్థ్యాన్ని కలిగి ఉంటూ విద్యుత్తు అందుబాటులోకి వచ్చేలా ఉత్పాదక వ్యయాన్ని తగ్గించుకోవాలని జాతీయ థర్మల్ విద్యుత్ సంస్థ (ఎన్టీపీసీ) కు ముఖ్యమంత్రి వై.ఎస్. సూచించారు. విశాఖలోని ఎన్టీపీసీ ప్లాంటు 'సింహాద్రి' రెండో దశ విస్తరణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని బహిరంగ సభలో ప్రసంగించారు. ఎన్టీపీసీ ఇప్పటికే బాగా పనిచేస్తోంది. ఇంకా చేయాల్సి ఉంది. తక్కువ ధరకు విద్యుత్తును ఇచ్చేందుకు చాలామంది ముందుకు వస్తున్నారు. అందువల్ల ఉత్పాదక వ్యయం ఇంకా తగ్గేలా చూడండి. అప్పుడు పరిశ్రమలకు, ప్రజలకూ మంచిది. చౌకగా విద్యుత్తు లభించేలా చూడడాన్ని ఓ సవాల్‌గా తీసుకోండని దిశా నిర్దేశం చేరారు. సింహాద్రి విద్యుదుత్పత్తి కేంద్రానికి చుట్టూ ఉన్న మూడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారికి పునరావాసం కల్పించాల్సిందిగా స్థానిక ప్రజా ప్రతినిధులు చేస్తున్న వినతులను విద్యుత్తు మంత్రి షిండే దృష్టికి తాను తీసుకు వెళ్లాననీ, ఆయన దానికి హామీ ఇచ్చా రనీ వై.ఎస్. చెప్పారు. స్థానికులకే ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించాలని కూడా కోరినట్లు చెప్పారు. పరిశ్రమలు రావడం, విస్తరణకు వెళ్లడం ఆహ్వానించదగ్గదే అయినా వాటివల్ల కాలుష్య సమస్యా వస్తుందనీ, దానిని కూడా తప్పనిసరిగా పరిశీలించి, జీవన స్థితిగతులు దెబ్బ తినకుండా చూడాలని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. సింహాద్రి విస్తరణలో 85 శాతం ఉత్పత్తిని మన రాష్ట్రానికే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ తర్వాత అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో ఎన్టీపీసీ విస్తరణతో రూ.5వేల కోట్ల పెట్టుబడి వచ్చినట్లయిందన్నారు. ఉక్కు కర్మాగారం (రూ.8600 కోట్లు), హెచ్.పి.సి.ఎల్. (రూ.12 వేల కోట్లు) వంటివి ఇప్పటికే విస్తరణ పనులను ప్రారంభించాయని గుర్తుచేశారు. రూ.3 వేల కోట్లతో గంగవరం పోర్టు వస్తోందనీ, విశాఖ పోర్టు కూడా విస్తరణ దిశగా వెళ్తోందని చెప్పారు. హిందుస్తాన్ నౌకానిర్మాణ కేంద్రం రుగ్మతలను తొలగించుకుని మంచి ప్రభుత్వ రంగ




సంస్థగా మార బోతోందనీ, బీహెచ్ పీవీని అను సంధానం చేసే ప్రక్రియా త్వరలో పూర్తి కాబోతుందని చెప్పారు. బార్క్, కొత్త నేవల్‌బేస్, కె.జి. పైపులైను విస్తరణవంటివీ విశాఖకు మేలు చేయనున్నాయని చెప్పారు. చిన్న పరిశ్రమలు రావడానికి వీలుగా ప్రత్యేక ఆర్థిక మండళ్లను తీసుకువస్తున్నామన్నారు. దుస్తుల తయారీ సంస్థ – బ్రాండిక్స్ రాబోయే రెండేళ్లలో 50 వేల మందికి ఉపాధి కల్పించనుందని వివరించారు. సత్యం, హెచ్.ఎస్.బి.సి. వంటి ఐ.టి. సంస్థల వల్ల ఉద్యోగావకాశాలు పెరిగాయన్నారు. సమావేశంలో కేంద్ర గనుల శాఖ సహాయ మంత్రి టి. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అగ్రస్థానంలో సింహాద్రి ప్లాంటు నిలుస్తుందని చెప్పారు. ఎన్టీపీసీ ఉద్యోగాల్లో స్థానికులకే ప్రాధాన్యం వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్యుత్తు మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో 26 లక్షల పంప్‌సెట్లకు ఉచిత విద్యుత్తును ఇస్తున్నందువల్ల కొంత కొరత ఉందనీ, దీని దృష్ట్యా అదనపు కేటాయింపులు చేయాలనీ షిండేకు విజ్ఞప్తి చేశారు. మన రాష్ట్రంలో ఉన్న ఎన్టీపీసీ ప్లాంట్ల నుంచి తమిళనాడుకు విద్యుత్తు ఇస్తున్న రీతిలో ఆ రాష్ట్రంలోని ప్లాంట్లనుంచీ మన రాష్ట్రానికి కేటాయింపులు జరపాలని కోరారు.

మీటింగులు, చర్చి ఫంక్షన్లు
తదితర అవసరాలకు క్లాత్/ డిజిటల్ బ్యానర్లకై సంప్రదించండి
జైని అడ్వర్టైజ్ ఆర్ట్స్
సెల్ : 9393121588

# పిసిసి తాత్కాలిక అధ్యక్షునిగా జి.ఎస్.రావు

హైదరాబాద్, క్రైస్తవనాడు ప్రతినిధి: ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తాత్కాలిక అధ్యక్షుడిగా నియమితులైన జి.సూర్యచంద్రరావు (65) స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు. ఆయన ఎం.ఎ, ఎల్ఎల్‌బి పట్టాలు పొందారు. 1999 లో, 2004లో పోటీచేసిన ఆయన తెలుగుదేశం అభ్యర్థుల చేతిలో ఓడిపోయారు. 2000-2005 మధ్యకాలంలో పిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. అంతకుముందు 1981-87 కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించారు. 2005లో పిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. అంతకుముందు 1987-90 కాలంలో పిసిసి ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శిగా 1981-87 కాలంలో పశ్చిమ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా జిఎస్ రావు వ్యవహరించిన కాలంలో (2004) జరిగిన ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ కు చెందిన 12 మంది శాసనసభ్యులు, ఇద్దరు ఎంపిలు ఎన్నికయ్యారు. సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పీటీసీ, మున్సిపల్, సహకార ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. రాజమండ్రి నుండి ఎంపిగా గెలుపొందిన ఉండవల్లి అరుణకుమార్‌కు కొవ్వూరు శాసనసభ



నియోజకవర్గంలో తెదేపా ప్రత్యర్థిపై 32 వేల ఓట్ల ఆధిక్యత లభించింది. ఒకటి రెండు రోజుల్లో జిఎస్. రావు పిసిసి తాత్కాలిక అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిసింది.

'క్రైస్తవనాడు'లో
శుభాకాంక్షలు తెలుపు ప్రకటనలకు
రూ.300/-మాత్రమే!
(ఈ ప్రకటన సైజు)
మీ ప్రకటన ఆంధ్రాలో అనేక ప్రాంతాలవారికి తెలుస్తుందని గుర్తించండి!

✶ వినగల చెవి చూడగల కన్ను ఈ రెండును యెహోవా కలుగజేసినవే





# చాకిరేవు

- ఎడిటర్



## సంఘాలలో బోధకుల - విశ్వాసుల పాత్ర 2

### ✶ అయ్యో నేను సువార్త ప్రకటింపక పోయిన యెడల నాకు శ్రమ.

## సువార్త చేయుట

ప్రియులారా, ఒకవేళ మీ కాపరిలో ఇటువంటి లక్షణాలున్నాయేమో, ఉంటే సంఘాన్ని బలపరచుటకు, సంఘానికి మేలు కలుగుటకు వారిని సరిచేయండి. మనయందు తండ్రియైన దేవుని చిత్తమదే. మీ కాపరి ఒకచోట మీరొకచోట ఉంటే మీరు బలపడేదెప్పుడు ప్రభువును గూర్చి తెలుసుకొనేదెప్పుడు,ప్రార్ధనామందిరాలంటే పెళ్ళిళ్ళకు, పుట్టినరోజులకు జ్ఞాపకార్థ కూటములకు వాడుకొనే కళ్యాణ మండపాలు కావని తెలుసుకోండి. ప్రేమా విందులు జరుపుకొని వాటియందే ఆనందించుటకు కాదని తెలుసుకోవాలి. అవి చేయుట తప్పని మా ఉద్దేశ్యంకాదు. ప్రభువు మనయందు చేసిన కార్యాలలో అవి స్వల్పం మాత్రమే.

ఆయన ఉచిత కృపను బట్టి మనం పొందిన రక్షణను అనేకులకు తెలియజేయుటకు, తెలియజేసి రక్షించుటకు మనం కూడుకునే స్థలాలే ప్రార్థనా మందిరాలని తెలుసుకొనుట చాలా ముఖ్యం. అట్టిస్థలం దైవజ్ఞానం నేర్చుకొనుటకు ప్రభువు అనుగ్రహించినదని గ్రహించాలి. ఇప్పుడు ఆలోచించండి. దైవజ్ఞానం నేర్పే కాపరే వారంలో అధిక రోజులు కనబడకపోతే మీరు నేర్చుకొనేది ఏముంటుంది. ప్రభువునందు బలపడేది ఏమంటుంది. దేవుని ఆరాధించు స్థలం సొంతవే అయిఉండక్కరలేదు, ఉంటే మంచిదే. లేకపోతే సొంతదానికోసం ధనవంతుల ఇండ్లచుట్టూ తిరుగుతూ కాలాన్ని సమయాన్ని వృధా చేయనక్కరలేదు. అలా ఎవరైనా ప్రయాసపడుతున్నారంటే వారు అస్తిని కూర్చుకొనుటయందే ఆనందించువారని ఇట్టే చెప్పవచ్చు. ఆస్తికై వెంపర్లాడువారు క్రీస్తునేం బోధిస్తారు. వారికి సమయమెక్కడుంటుంది. ప్రభువైన యేసుక్రీస్తుతో ఉన్న అపొస్తులులకు, పౌలుకు, మిగిలిన సువార్తికులకు సొంతస్థలాలు, మందిరాలున్నాయా? లేవే. పౌలైతే రెండు సంవత్సరములు "పూర్తిగా అద్దె యింట ఉన్నట్లు'' లేఖనాలు సాక్ష్యమిస్తున్నాయి. వారు ఆనాడు అట్టి ప్రయాసతో నిస్వార్థంగా ప్రభువును ప్రకటించబట్టే కదా సువార్త నేడు మనవరకూ వచ్చింది. వారు కూడా నేడున్నట్లు ఆస్తిని కూర్చుకొనుట యందు మాత్రమే ఆనందించు కొందరు కాపరుల్లా ప్రవర్తిస్తే సువార్త మనవరకూ వచ్చేదా, మనం క్రీస్తును నమ్మేవారమా, రక్షణ పొందామని చెప్పుకొనేవారమా. ఆనాడు వారే ఆస్తులు కూర్చుకోవాలనుకుంటే వారున్న ప్రతిప్రాంతమందు సంఘాల పేరిట ఆస్తులను సముపార్జించుకొనేవారని మనం సుళువుగా గ్రహించవచ్చు. మేము వ్రాయుచున్న ప్రతి వివరణకు లేఖనాలే ఆధారమని గ్రహించాలని మనవి చేస్తున్నాం, క్రైస్తవనాడు వ్రాయు రాతలన్నియు లేఖనాధారాలే సుమా! అపొస్తులులు, పౌలు మరియు దేవుని జతపనివారందరు వారి వారి ప్రాంతాలలో ఆస్తులు కూర్చుకొనలేదని మనం గ్రహించవచ్చు. వారు తమయందున్న క్రీస్తును అనేకులకు ప్రకటించారు. వారిపాదాల చెంతకు వచ్చిన ధనాన్ని అక్కడున్న వారికి వారి వారి అక్కరకొలది ఇచ్చారని వ్రాయబడింది. అంతేగానీ ఇదంతా "ప్రభువు కృప'' అనే మోసకరమైన మాటలు ఉపయోగించి తమ యొద్దదాచుకొనలేదు. క్రీస్తుపేరిట వచ్చిన సొమ్మును దాచుకొని కూర్చుకొన్న వారెవరైనా దోచుకొనువారేనని ఆంధ్రా అంతటా నేడు ఎందరో బహిరంగంగానే ప్రకటిస్తూ సాక్ష్యమిస్తున్నారు. లేఖనాలను ఎరిగినవారు ఎందరో వారికి వత్తాసు పలుకుతూ బలపరుస్తున్నారు. ప్రియులారా! మీరెలాంటి కాపరి ఉన్న సంఘంలో ఉన్నారు. మీ కాపరి వారానికి ఒకరోజే కనబడతాడా, ఆస్తులపై ఆస్తులు కూర్చుకుంటూ సంఘాన్ని వ్యాపార నిలయంగా మార్చేస్తున్నాడా, బహు జాగ్రత్త సుమా! అంతా ప్రభువు చూసుకుంటాడు అనే వెర్రిమాటలు ఆడకండి. అన్నీ ఆయనే చూసుకుంటే మనం ఎందుకు. మనం సువార్త ప్రకటించడమెందుకు. ప్రభువు మనకు బైబిలు ద్వారా తన్ను తాను తెలియజేసుకోవడమెందుకు, లేఖనాలద్వారా ఆయన మనల్ని అనుక్షణం కాపాడుట ఎందుకు. పూర్వ దినాల్లో ఈలాంటి నిస్తేజకరమైన బోధలు బోధించేసారేమో!. వాటిని పట్టుకొని వేళ్ళాడకండి. ఎవరేం చెప్పినను అలాగున లేఖనాల్లో ఉన్నవో లేవో పరిశోధించాలి. గ్రుడ్డిగా దేన్నీ నమ్మరాదు. లేఖన వ్యతిరేకమైనవి ఖండించాలి. మార్పుకు సహకరించాలి. మనవంతు బాధ్యత మనం నిర్వర్తించాలి. లేకపోతే మనం దేవుని ఎదుట దోషులుగా నిలబడాల్సి వస్తుంది. జాగ్రత్త సుమా!

**✶నేను దేవుని యందు నమ్మిక యుంచియున్నాను నేను భయపడను.**

**ఈ శీర్షిక అనేక ప్రాంత క్రైస్తవ, పండితుల, విశ్వాసుల అభిప్రాయ సమీకరణే!**

## తెలుసుకుందాం!

### సైన్స్

- ఒకరోజులో 24 గంటలయితే సెకెండ్లు 86,400.
- సూర్యకాంతి శనిగ్రహ తలాన్ని చేరలేదు. ఎందుకంటే శనిగ్రహం దట్టమైన మేఘాలతో కప్పబడివుంటుంది.
- సూర్యునికి అతి సమీపంగా ఉండటం వలన బుధగ్రహం పగలు భాగం అతి వేడిగానూ, రాత్రి అతి చల్లగానుఉంటుంది
- నక్షత్రాలలో ఉష్ణోగ్రత కొన్ని మిలియన్ల డిగ్రీలుంటుంది.
- "హేలీ" తోకచుక్కకు ఆ పేరు హేలీ అనే ఖగోళ శాస్త్రజ్ఞుడు కనుగొన్నందుకు వచ్చింది.
- 76 సంవత్సరాలకు ఒక సారి కనిపించే తోక చుక్క "హేలీ" గాలిలో ఉండే ఘర్షణ వలన ఉన్కలు మండుతూ వెలుగుతూ ఉంటాయి.
- ఒక కాంతి సంవత్సరానికి $9.3 \times 10^{15}$ మీటర్లు
- సప్తర్షి మండలాన్ని ఆంగ్లంలో "గ్రేట్ బార్" అని అంటారు.
- సప్తర్షి మండలంలోని బయటి కెండు నక్షత్రాలను కలపగా ఏర్పడే సరళరేఖపై దృవ నక్షత్రం ఉంటుంది.
- Comets అనగా తోక చుక్కలు.
- మనం నడవటానికి కారణం "ఘర్షణ బలం"

### చరిత్ర...

- ఆర్యులు ఎక్కువగా ప్రకృతి దేవతలను ఆరాధించేవారు.
- అశోకుడు నిర్మించిన నగరం "శ్రీనగరం"
- సింధుప్రజల లిపి "బొమ్మలిపి"
- ఆర్యులు భారతదేశానికి చేరిన కాలం క్రీ॥పూ॥2000-1500
- ఉపఖండంలో లేని దేశం "శ్రీనదరం"
- సిందూనదికి వరదలు వచ్చింది క్రీ॥పూ॥1800
- భారతదేశ చరిత్రను మూడు యూగాలుగా విభజించడం జరిగింది
- సింధూ నాగరికత నాశనానికి కారణం సింధూనది వరదలు, ఆర్యుల దండయాత్రలు
- భారతదేశంలో మొట్టమొదట లభించినవి " ఆశోకుని శాసనాలు".
- 1942 లో రెండో ప్రపంచయుద్ధం - జపనీస్ వాయుసేన కోలకత్తాపై బంబు దాడులు చేసింది.
- జులై 11 ప్రపంచ జనాభా దినోత్సవం
- 1858 నవంబర్ 30న ప్రముఖ శాస్త్రజ్ఞుడు జగదీష్ చంద్రబోస్ జన్మించారు. 1971లో ఇదే తేదిన జే.సి.బోస్ పరిశోదన సంస్థను ఏర్పటు చేసారు
- 1956 తమిళనాడు రాష్ట్రం అవతరించింది.

### సిల్లిన్యూస్

- ఎరుపు రంగును చూస్తే ఎద్దు రెచ్చిపోతుందనేది కేవలం అపోహ. కలర్ బ్లైడ్‌నెస్ కారణంగా ఎద్దులు అసలు ఎరుపు రంగును చూడలేవు.
- పుట్టుకతోనే సగటున 2700 కిలోల బరువుండే నీలు తిమింగలం పిల్లలు సగటున రోజుకు 90 కిలోల చోప్పున బరువు పెరుగుదాయి. మొదటి ఏడు నెలలూ తల్లి దగ్గర రోజుకు 400 లీటర్లు చోప్పున పాలు తాగుతాయి.
- అమెరికా మహిళల్లో సగానికి పైగా (51 శాతం) ఒంటరిగా జీవిస్తున్నారు.
- చంద్రుడి మీద మనిషి తొలి సారి అడుగుపెట్టగానే దాన్ని భవిష్యత్తులో వ్యాపారంగా చేపట్టాలన్న యోచనతో పాన్ అమెరికా విమాన సంస్థ ఫిన్ బ్యాక్ కోరగా 80,000 మంది తాము చంద్రుడి మీదకు వెళ్లడినికి సిద్దమని స్పందించారు.
- తొలి తరం పర్సనల్ కంప్యూటర్ సిక్లెయిర్ 2×80 మెమొరీ కేవలం 1 కిలో బైట్.
- హాలీవుడ్ నటుడు టామ్ హాంక్స్ అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్‌కు బంధువు.
- పరమపద సోపాన పటాన్ని ( పాము- నిచ్చిన) 13 వ వతాబ్దంలో కవి జ్ఞానదేవ్ తయారు చేశారు అప్పట్లో దాన్ని మోక్షపటం అని పిలిచేవారు

సేకరణ, వివరణ : **వై.ఎల్. రవిరాజు**

✶ చెవులను కలుగజేసినవాడు వినకుండునా? కంటిని నిర్మించినవాడు కానకుండునా?

# డియర్ ఎడిటర్...

**'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన ఉత్తరాల్లో లేఖనప్రకారం మమ్మును ఘనపరిచినా లేక హెచ్చరించినా సంతోషంగా స్వీకరిస్తాం. తగు విధంగా స్పందిస్తాం.**

### పాస్టర్ డి. ఆనంద్ పాల్, సురవరం, శ్రీకాకుళం జిల్లా

ఎడిటర్ గార్కి, నేను హోప్ ఫర్ పూర్ అనే స్వచ్ఛంద సంస్థను నడుపుతూ సేవచేస్తున్నాను. నా సేవా వివరాలు తెలుపుతూ కరపత్రాన్ని ఈ ఉత్తరానికి జతచేశాను. మీరు మా సేవలు, పరిచర్యా వివరాలు తమ క్రైస్తవనాడులో ప్రచురించి సహకరించగలరు. మేము బీదలకు సహాయం చేస్తున్న విధానం మీకు తెలియజేయుచున్నాము. మీ పత్రికలు మాకోసం ఎక్కువ పంపాలని ఆశిస్తున్నాము. మీ పాత క్రైస్తవనాడు పత్రికలు పంపాలని కోరుచున్నాము. పత్రికలో ఆధ్యాత్మిక విషయాలెంతో ఆకట్టుకుంటున్నాయి.

**జవాబు:- పాస్టర్ ఆనంద్‌పాల్ కు వందనాలు. మీ ఉత్తరం అందినవెంటనే క్రైస్తవనాడు పత్రికలు పంపాము. అవి ఏ కారణంగానో తిరిగి మా కార్యాలయానికి వచ్చాయి. ఈ విషయమై మీతో ఫోన్లో చర్చించాము. నేను ఈసారి మీ ప్రాంతానికి సువార్తా పరిచర్య నిమిత్తం వచ్చినపుడు మిమ్మల్ని కలుస్తానని చెప్పాను. తప్పక కలుస్తాను. మీరు అప్పుడప్పుడు ఫోన్లో మాతో సంభాషిస్తున్నందుకు వందనాలు. మీ ముఖపరిచయం చేసుకోవాలనే ఆశక్తి నాకును ఉన్నది. క్రైస్తవనాడు ద్వారా పరిచర్య బలంగా జరుగునట్లును, ఎందరికో ఆదరణ కలుగునట్లును మీ పరిచర్యలో ప్రార్థించగలరు. నేను మీ ప్రాంతానికి వచ్చేముందు ఫోన్‌చేసి వస్తాను.మనం ముఖాముఖిగా కలుసుకొనులాగున ప్రార్థించండి. ప్రభువు చిత్తమైతే కలుద్దాం.**

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

### బ్రదర్ లాజరస్, శ్రీకాకుళం

ఎడిటర్‌గార్కి, టి.లాజరస్ విన్నపములు. మాది శ్రీకాకుళంలో మారుమూల ప్రాంతం. బాగా వెనుకబడిన ప్రాంతం. మీ పత్రిక క్రైస్తవనాడు మా కొరకు పంపగలరు. షాలీపేట గ్రామంలో 8 సం॥నుండి సేవచేస్తున్నాను. ఒకాయన మాకు పరిచర్య జరిగించుటకు స్థలం ఇచ్చారు. దానికి పునాది వేసి 3సం॥ అయింది. విశ్వాసులందరు రాళ్ళు కొట్టుకొని జీవించు బీదలు. తమరు మా అభ్యర్థన మన్నించి క్రైస్తవనాడు పేపర్లో వేయగలరు. ఎవరికైనా ప్రేరేపణ కలిగితే మాకు సహాయం చేస్తారని నమ్మిక. మీ ప్రార్థనా సహకారము కోరుతున్నాం. పత్రిక చందా కూడా పంపగలను.

**జవాబు : బ్రదర్ టి.లాజరస్‌కు మీరు వ్రాసిన ఉత్తరంలోని సంగతులు గ్రహించాము. మీ పరిచర్య అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాం. పత్రికలో ఈ ఆర్టికల్స్‌ను చదివిన వారెవరైనా ప్రేరేపించబడితే మీకైనా, మాకైనా తెలియజేస్తారని ఆశిస్తున్నాం.మీ అడ్రసులో కొన్ని అక్షరాలు అర్థం కావట్లేదు. మీ ప్రాంతం నాకు సువార్త పరిచర్యలో అలవాటైనదే. కాబట్టి అటువచ్చునపుడు మిమ్మల్ని కలుస్తాను. అందుకోసం మీరును ప్రార్థించండి. మరి ముఖ్యంగా మీలాంటి సేవకుల ప్రార్థనలే క్రైస్తవనాడు పేపరుకు బలమని నేను గట్టిగా నమ్ముతాను. పత్రిక కొరకును ప్రార్థించండి. పత్రిక మీకు పంపుతున్నాం. మీ అడ్రసులో అక్షరాలు స్పష్టంగా తెలియట్లేదు. మీ దగ్గరనుండియు జవాబులేదు. అందువల్ల పత్రిక మీకు అందుతుందో లేదో మాకు తెలియట్లేదు. ఈ పత్రికలో మా జవాబు మీరు ఎక్కడైనా చదివినా, లేక మీ కొస్తున్న క్రైస్తవనాడులో చదివినా మాకు జవాబు మీ అడ్రసుతో స్పష్టంగా వ్రాయగలరు.**

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

### రెవ.డా॥జెయస్పార్కే, మధురవాడ, విశాఖ

క్రైస్తవనాడు ఎడిటర్ గార్కి, రెవ.డా॥కె.జాన్ సుందరరావు వ్రాయునది యేసు వివాహ వేదిక అను మేరేజ్ బ్యూరో స్థాపించితి. తమరు దానికి సంబంధించిన ప్రకటన మన క్రైస్తవనాడులో ప్రకటించగలరు. పత్రికను పంపించండి. అందు నిమిత్తమైన ఖర్చులు మేము పంపగలము. ప్రచురిస్తారని ఆశిస్తున్నాము. దేవుడు మిమ్ములను దీవించుగాక! మీ నిమిత్తము ప్రార్థించుచున్నాము.

**జవాబు : డా॥కె.జాన్‌సుందరరావుకు మీరు మా నిమిత్తం ప్రార్థిస్తున్నామన్నారు. అందుకు కృతజ్ఞుణ్ని. మీరు వేయమన్న వివాహవేదిక ప్రకటన త్వరలో ప్రకటిస్తాము. పత్రికలు మీకు పంపుతున్నాం. ఒకవేళ క్రైస్తవనాడు పత్రికలు మీకు అందకపోతే తెలియజేయగలరు. మరల పంపుతాము మీరు విశాఖ వారే కాబట్టి ఒకసారి వచ్చి కలవండి. మిమ్మల్ని కలవమన్నా తప్పక వచ్చి కలుస్తాము. మీ ప్రార్థనలలో మమ్మును గుర్తించుకోవాలని ఆశిస్తున్నాను.**

> మీరు వ్రాయు ఉత్తరం చదివి తగు సమాధానాలు ఇస్తాను. మీ యొక్క అడ్రసు మరియు ఫోన్ నెంబరు (ఉంటే) తప్పక స్పష్టంగా వ్రాయగలరు
>
> -ఎడిటర్

*చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!! చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!!*

**త్వరలో...**

*చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!!*

**అతి సామాన్య స్థితినుండి.... అసామాన్య స్థితికి...**

**ఎదిగిన ఎందరో క్రైస్తవ, క్రైస్తవేతరుల**

**"జీవనయానం" మన ఆధ్యాత్మిక, భౌతిక మేలుల కోసం..**

**చదవండి! చదివించండి! బలపడండి! బలపర్చండి.**

**– ఎడిటర్**

*చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!! చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!!*

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్ట్రీలు

ధారావాహికం-19

- ఎడిటర్

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

**✶ ఎవడైనను ప్రభువును ప్రేమిపకుంటే వాడు శపించబడును గాక!**

# రత్నమా...? దేవుని పుత్రరత్నమా...?!

మనలో కొందరు సామాన్యులేమి ఘనులైన బోధకులేమి రకరకాల పొడులు(రత్నాలు) ఉన్న ఉంగరాలు ధరిస్తూ దర్శనమిస్తుంటారు. అదేమిటండీ మీ చేతికి రాళ్ళతోకూడిన ఉంగరాలు ఉన్నాయేమిటి అని ప్రశ్నిస్తే దానికి వారేమి సంకోచించకుండా అది నాకు కాంప్లిమెంట్‌గా వచ్చిందండి అంటారు. మరికొందరైతే అది పెళ్ళి ఉంగరమనో మరేదేననో తప్పించు కొనువిధంగా జవాబిస్తారు. ఇంకొందరు వితండ వాదులైతే బైబిల్లో నక్షత్రరాసులను గూర్చి ఉంది కదా అందుకే మేము వాడుతున్నా మంటారు. నవరత్నాలు పొదిగిన ఉంగరాలు ధరించిన క్రైస్తవ నాయకులను నేనెరుగుదును. ప్రియులారా! ఉంగరాలు ధరిస్తే తమకు అనేక శుభాలు జరుగుతాయని నమ్మకం కొందరికి ఉండొచ్చు. అది మనకు అసంగతం. వారి నమ్మకాలు వారివి. వాటితో మనకు సంబంధం లేదు. కానీ క్రీస్తును నమ్మిన మనకు శుభా శుభాలు ఇచ్చేది క్రీస్తా? లేక రత్న ఖచితమైన ఉంగరాలా? ఆలోచించండి! అనంతమైన రత్నాలను, అటువంటి అమూల్యమైన వాటిని ఎన్నిటినో సృష్టించిన సృష్టికర్తయైన దేవుడు గొప్పవాడా? లేక ఆయనచే సృష్టించబడిన అనంతమైన వాటిలో రవ్వంతయైన రాయి గొప్పదా? రాళ్ళను ధరిస్తూ వాటియందు నమ్మకముంచి ఆర్భాటంగా తిరుగుచున్న క్రైస్తవులందరు దేవునికి జవాబు చెప్పాల్సి వుంటుంది. రేపు వీరి మరణాంతరం ఆయన న్యాయపీఠం ఎదుట నిలబడునపుడు ఇదే ప్రశ్న ఆయనేవేస్తే వీరి దగ్గర జవాబుంటుందా? ఉండదు. అలా చెప్పాలంటే ఇహమందు మన విశ్వాసం క్రీస్తునందుండాలి. ఆలాగున ఇహమందు జీవించువారే నిర్భయంగా ఆయనకు చెప్పగలరు. అలాంటివారిని ప్రభువు ఆవిధంగా ప్రశ్నించుటకు అవకాశమెక్కడిది.కాబట్టి క్రైస్తవులందరును క్రీస్తును సంపూర్ణంగా విశ్వసించుటకు తమ జీవితాలను మలచుకోవాలి టి.వి. లలో బోధకులు కూడా తమకున్న పొడులతో కూడిన ఉంగరాలు లోకానికి ప్రస్ఫుటంగా కనబడునట్లు తమ చేతులను ఆడిస్తుంటారు. వీరికి ఆ నమ్మకాలు లేవని అను కోవచ్చుగాక. వీరి ప్రసంగాలు టి.వి. లలో అన్యులు చూస్తారుగా. వారికానమ్మకాలు పుష్కలంగా ఉన్నవన్నది జగమెరిగినదే. అందు వల్ల వారు క్రైస్తవులకు కూడా మనవలే జాతిరత్నాలను తమ ఉంగరాల్లో ధరించే నమ్మకాలున్నవని ఆలోచించుటకు, నమ్ముటకు అవకాశముంటుందిగా. అందువల్ల మన బోధలతో క్రీస్తును నమ్మునట్లు వారికి అన్పింపజేయాలంటే మనం బహుజాగ్రత్త కలిగి ఉండాలనేది అక్షరసత్యం. ఈ విషయంలో చాలా మంది మనం చేస్తున్నాం, అదే న్యాయం అన్పించునట్లుగా ప్రవర్తిస్తుంటారని తెలుస్తోంది వారికెంత చెప్పినను తమకున్న అహంభావం విడువక వీడు మాకు చెప్పేదేమిటి అని ప్రశ్నిస్తారట? ఈ విషయంపై మేము ఇప్పటికే ఎన్నోసార్లు వీటిపై అనేక తర్జన భర్జనలు విన్నాము. అందుకే ఈ విషయంపై వివరించాలని సంకల్పించాము మా వివరణ అంతయు లేఖనములను ఆధారము చేసుకొన్న దేయని గ్రహించండి. ఈ విధంగా ఆలోచింప కున్నా కనీసం మన ప్రభువైన యేసుక్రీస్తు మనకు శుభాశుభాలను ఇస్తారా? లేక అతిచిన్నరాయి ఇస్తుందా అని బేరీజు వేసుకొని చూసుకొంటే సరిపోదా. ఆ మాత్రం వివేచనా జ్ఞానం అటువంటి రాళ్ళను నమ్మువారికుండదా! లేదంటే ఆశ్చర్యపోవడం మాబోటివాళ్ళకు తగును.

క్రైస్తవేతరులకు మనం క్రీస్తును గూర్చి బోధించునపుడు వారు క్రీస్తును నమ్ముట వలన వారికి కలుగు రక్షణను గూర్చి ఎరగాలి. వారి నమ్మకాలు మన యందు ప్రత్యక్షపరచబడకూడదు. ఇది చాలా ముఖ్యమైన సంగతిని మనం గుర్తెరగాలి. అపుడే క్రీస్తును ఎవరికైనా ఘనంగా ప్రకటించగలం. ప్రభువు మనకా శక్తి దయచేయును గాక! మేలైనా కీడైనా మన పైకి రప్పించువాడు దేవుడే.

**✶ నేను ఈ ప్రజలమీదికి ఇంతగొప్పకీడు రప్పించిన రీతినే నేను వారిని గూర్చిచెప్పిన మేలంతటిని వారిమీదికి రప్పించబోవుచున్నాను.**

**గమనిక: మేము వ్రాయు వివరణలపై ఎమైనా సందేహాలుంటే మాకు ఉత్తరం వ్రాసి తగువివరణ సంపూర్ణంగా పొందండి. మీ ఉత్తరాలు, దానికి మా పత్యుత్తరం కూడా ఇదే శీర్షికలో మరెందరో ఎరుగునట్లు ప్రచురించబడతాయి. మీ అడ్రసు సంపూర్తిగా ఉండాలి. ఫోన్ నెంబరు ఉంటే తప్పక ఇవ్వాలి**

# క్రైస్తవ ఉద్యమం

*క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం: రాష్ట్రంలో క్రైస్తవులు, క్రైస్తవ సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రయత్నించడమే క్రైస్తవ ఉద్యమం ముఖ్యోద్దేశమని క్రైస్తవ ఉద్యమం రాష్ట్ర కో-ఆర్డినేటర్ జి.డేవిడ్ విక్లిఫ్, సంస్థ వ్యవస్థాపకుడు జాన్.జి.ఎస్.రావులు తెలిపారు. బీచ్ రోడ్డులోని వైఎంసిఎలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్‌పై త్వరలో క్రైస్తవ ఉద్యమం నాయకులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించనున్నట్టు తెలిపారు. భారత రాజ్యాంగానికి, క్రైస్తవుల బైబిల్‌గ్రంథానికి వ్యతిరేకంగా ఆర్డినెన్స్ చట్టం చేయడం క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు.*

*దీనిపై వాదన వినిపించేందుకు క్రైస్తవ నాయకులు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా క్రైస్తవమతం అన్యమతమని, దీనివల్ల ప్రమాదం ఉందని ప్రచారం చేయడం శోచనీయ మన్నారు. క్రైస్తవులు విద్య, వైద్య రంగాల్లో ఉచిత సేవలను కుల, మత వర్గాలకు అతీతంగా అందరికీ సమానంగా ఉచిత సేవలు అందిస్తున్నారన్నారు. అటువంటి క్రైస్తవులపై బురదజల్లడం సిగ్గుచేటన్నారు. క్రైస్తవ ఉద్యమం సంస్థలో ఇప్పటికి 360 మంది రాష్ట్ర జోనల్, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లతో బలమైన క్రైస్తవ శక్తిగా ఏర్పడిందన్నారు. ఇది నానాటికి పుంజుకుని బలోపేతమై 2009 నాటికి రాష్ట్రస్థాయిలో అన్ని వర్గాలను కదిలించగలిగిన మహత్తరమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. సమావేశం లో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నంల కో-ఆర్డినేటర్లు జి.ఎజ్రా, ప్రమీలా విజయాప్రభాకర్, జీసస్‌క్రైస్ట్ ఫెలోషిప్ యూత్ కో-ఆర్డినేటర్ డేనియల్ సునీల్, డాక్టర్ షారోన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.*

**ఎడిటర్ ఫోన్ నెంబర్ మారినది**

**గమనించగలరు**

**సెల్ : 9346960601**

## ప్రభువు చేయమన్నదొకటి! వీరు చేస్తున్నదొకటి!!

యేసుక్రీస్తు తన వారికి చేయమన్న పని సువార్త ప్రకటించుటని బైబిలు స్పష్టీకరిస్తుంది. అది గ్రహించక అనేకులు సాతాను తంత్రాలకు పడిపోయినవారుగా లోకాన కనబడుతున్నారు. ప్రభువు సర్వలోకానికి సువార్త ప్రకటించమని చెబితే అది మరచిపోయి, లేఖనాన్ని సరిగ్గా గ్రహించక సాతాను తంత్రాలకు పడిపోయినవారు తమ ధనం అనేక రకాలుగా దుర్వినియోగపరుస్తున్నారు. సర్వలోకానికి "సువార్త" ప్రకటించమన్నారే గాని, సర్వలోకంలో తన కొరకు ఆలయాలు కట్టించమనలేదు. పాటలు పాడమనలేదు. ప్రార్థన చేయమనలేదు. సువార్త బలంగా ప్రకటించుటకు ఇవన్నియు సాధనాలు మాత్రమే గాని అవేవీ మానవ మనసుల్ని మార్చలేవని గ్రహించండి. దేవుడిచ్చిన సొమ్ము మందిర రూపాన రాళ్లపాలు చేయకండి.అలా చేయువారెవరైనా లేఖనాలను సరిగా గ్రహించనివారే! కోట్లాది రూపాయలు ఒకే చోట రాళ్లపాలు చేయమని దేవుడు చెప్పడని గ్రహించండి. అదే డబ్బుతో అనేక ప్రాంతాల్లో క్రీస్తునెరగనివారికి క్రీస్తుని గూర్చి తెలియపరచవచ్చని గ్రహించండి. దేవాలయాలు నిర్మించువారు దేవుని రాజ్యసువార్తకు హద్దులు నిర్మించేస్తున్నారని గుర్తెరగాలి. సువార్తకు హద్దులు నియమించుటకు ఎవరికిఅధికారం ఉంది? ఆలోచించండి! ఇటువంటి నిర్మాణాల వల్ల ఎందరో పాస్టర్లు ధనవంతులై క్రీస్తుకు దూరమవుతున్నారని లోకం కోడైకూస్తోంది. వారికి అలా కూడిన వెంటనే తమ పాత స్థితిని మరచి, మరొక దాతకై లోకాన వెదుకుట ఆరంభిస్తున్నారని తెలుస్తోంది. అక్కడ నుండే భ్రష్టత్వం వారికి సంభవించిందని స్పష్టంగా అటువంటి వారిని చూస్తే తెలుస్తుందని, తద్వారా వారు ధనానికిచ్చిన ప్రాముఖ్యత క్రీస్తునెరుగుటకు, ప్రకటించుటకు ఇచ్చుట లేదని అనేక ప్రాంత క్రైస్తవులెందరో సాక్ష్యమిస్తున్నారు.

**దేవాలయాలపై సమగ్ర వివరణ...బైబిలు ప్రామాణికంగా ఇకపైచదవండి! అనేకులకు తెలియజేయండి!!**

RNI APTEL/2006/17980

✶ దేవుడు నా ప్రవర్తన నెరుగును గదా



# బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ ఆధ్వర్యంలో... వారి సతీమణి సిస్టర్ కె. అమృతవల్లి అధ్యక్షురాలుగా యునైటెడ్ పాస్టర్స్ ఫాండ్ వారి 'స్త్రీల సహవాసము'



స్త్రీల సహవాస కూటమిలో బిషప్ దంపతులు

బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ ఆధ్వర్యంలో "స్త్రీల సహవాసము" ఘనంగా ప్రారంభించబడింది. దీనికి అధ్యక్షులు బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ సతీమణి సిస్టర్ అమృతవల్లి. ఆమె అధ్యక్షులుగా స్త్రీల సహవానము ప్రతి శుక్రవారం వేరు వేరు ప్రాంతాలలో జరుగునట్లు నిర్ణయించారు. ముందుగా పాస్టర్ వి. దయానందం చర్చి హెర్మోను ప్రార్థనా మందిరంలో ఏర్పాటు చేసారు. ఆనాటి ప్రసంగంలో డా॥ కె. జాన్‌పీటర్ స్త్రీలందరు ఉత్తేజింపబడువిధంగా ప్రసంగించారని తెలిసింది. ప్రతివారం యుపిఎఫ్ ఆధ్వర్యంలో నిర్మింపబడిన చర్చిల్లో స్త్రీల కూటమి ఏర్పాటు జరుగుతుందని డా॥ కె. జాన్‌పీటర్ ప్రకటించారు. అలా ఏర్పాటు చేస్తే ప్రతివారం స్త్రీలు వేర్వేరు ప్రాంతా లందున్న చర్చిలకు రావటం కష్టమవుతుందని పాస్టర్ దయానందం అన్నట్లు చెప్తున్నారు. దానికి డా॥ జాన్‌పీటర్ వివరణ ఇస్తూ దేవుని పనిలో స్త్రీల పాత్ర చాలా ప్రాముఖ్య మన్నారు. అటువంటి పరిచర్యలో పాలిభాగస్తులగుట మనకెంతో ధన్యతనిస్తుందని చెప్పారట. అందువల్ల ఎవరైనా కష్టమనుకోకుండా ప్రతివారం సహవాసానికి వచ్చి ప్రభువిచ్చు మేలులు పొందాలని ఉద్బోధించారట!



అనూహ్యంగా హాజరైన స్త్రీలు

2వ స్త్రీల కూడిక సెప్టెంబర్ 14, 2007న కొత్తవలసలో జరిగింది. యుపిఎఫ్ ప్రార్థనా సహవాస అధ్యక్షులైన ఎ. జాన్‌భూషణం చర్చియైన పెంతెకోస్తు ప్రార్థనా మందిరం లేక క్రైస్తవ ప్రార్థనా మందిరంలో ఘనంగా జరిగింది. డా॥ కె. జాన్‌పీటర్ తన ప్రసంగంలో సామెతలు 31:1-31 వరకు వివరించారు. స్త్రీల ప్రాముఖ్యతను ఎత్తి చూపారు. స్త్రీల మాటలు జ్ఞానం కలిగి ఉండాలని చెప్పారు. సమూయేలు తల్లి ప్రార్థనను దేవుడు అంగీకరించాడని గుర్తుచేసారు. ఆలాగుననే కూడిన స్త్రీలందరు తమ తమ ప్రార్థనలు దేవునికి ఇష్టమైనవిగా ఉండునట్లు జాగ్రత్త పడాలన్నారు. దేవుడు స్త్రీలకిచ్చిన ప్రాముఖ్యతను గ్రహించుకొని భయభక్తులతో జీవించాలని చెప్పారు. ప్రసంగానంతరం స్త్రీల సహవాసములో వారితో బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ మాట్లాడుతూ మీకు అనేక సాధక బాధకాలు ఉండవచ్చు. అవన్నియు మాకు మీరు తెలియజేయ లేకపోవచ్చు. అందువల్ల మీ విన్నపాలు ఆలకించుటకు, మీ బాధలు వేదనలు గ్రహించుటకు అనుకూలంగా ఉండునట్లు తన శ్రీమతి అమృతవల్లిని మీ అధ్యక్షురాలనుగా నియమించానని చెప్పారు. స్త్రీలు తమను గురించి చెప్పుకొనుటకు ఇకపై ఎటువంటి ఆంక్షలు వుండవన్నారు. శ్రీమతి అమృతవల్లిని గూర్చి ఎన్నో గొప్పసాక్ష్యాలు వినబడుతున్నాయి. ఆమె ఆదరించుటలోను, దయ చూపుటలో ముందుంటారని చెప్తారు. ఆమె పెంపకంలోను డా॥ కె. జాన్‌పీటర్ నేతృత్వంలోని వారి పిల్లలు రత్నాలేనని సాక్ష్యం బహుబలంగా వినబడుతోంది. అందునుబట్టి ఆమెవంటి మంచి మనసున్న వ్యక్తి తమ నాయకురాలుగా, నడిపింపుదారుగా ఉండుట మాకెంతో ఆనందాన్నిస్తుందని స్త్రీల సహవాసకులందరూ అభిప్రాయ పడుతున్నారు.



ప్రసంగిస్తున్న బిషప్ డా॥ కె. జాన్‌పీటర్



సిస్టర్ కె. అమృతవల్లి




✶ నరుని మార్గములను యెహోవా యెరుగును

Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, opp. L.V. Prasad Eye institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20